# సాహస శిబిరానికి సిరిసేడు విద్యార్థి



రామంచ చింటు

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన రామంచ చింటు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీకామ్ చదువుతున్నాడు. హిమచల్‌ప్రదేశ్‌లోని నార్కొండలో ఈనెల 12 నుంచి 21 వరకు జరిగే జాతీయస్థాయి శిక్షణ శిబిరానికి కళాశాల నుంచి ఎంపికయ్యాడు. కళాశాల ప్రిన్సిపాల్, వెంగళరెడ్డి, సుజాత, రామ్మోహన్ రావు, స్వరూప, లింగారెడ్డి, రవీందర్, రాజు తదితరులు అభినందించారు.

